క్లుప్తంగా

నిధులు కేటాయించాలని మంత్రికి వినతి



హైదరాబాద్‌లో మంత్రి సీతక్కకు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే సామేల్

తిరుమలగిరి : తుంగతుర్తి నియోజకవర్గంలో గ్రామ పంచాయతీల రోడ్ల నిర్మాణానికి రూ. 230 కోట్ల నిధుల మంజూరు కోసం రూపొందించిన ప్రతిపాదనలను పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్కకు శనివారం తుంగతుర్తి శాసన సభ్యుడు మందుల సామేల్ హైదరాబాద్‌లోని సెక్రటేరియట్‌లో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉందని, రోడ్ల అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని వినతిపత్రం అందజేసినట్లు పేర్కొన్నారు. ఈ విషయమై మంత్రి సీతక్క సానుకూలంగా స్పందించారని తెలిపారు.

అట్రాసిటీ కేసు విచారణ



చిల్పకుంట్లలో అట్రాసిటీ కేసుపై విచారణ చేస్తున్న డీఎస్పీ రవి

నూతనకల్ : చిల్పకుంట్ల గ్రామంలో గత నెల నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుకు సంబంధించి సూర్యాపేట డీఎస్పీ రవి శనివారం క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామానికి చెందిన బిక్కి అనసూర్య, బత్తుల విజయలక్ష్మిలు బోరు వివాదానికి సంబంధించి ఘర్షణ పడినట్లు తెలిపారు. అయితే బిక్క అనసూర్య తనను కులం పేరుతో దూషించిందని బత్తుల విజయలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు శనివారం గ్రామంలో ప్రత్యక్ష సాక్షులను విచారించినట్లు పేర్కొన్నారు. ఆయన వెంట ఎస్‌ఐ సైదులు తదితరులు ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మద్దిరాల : 11కేవీ విద్యుత్ లైన్‌కు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగిస్తున్నందున మండల పరిధిలోని కుక్కడం, ముకుందాపురం, చిన్ననెమిల గ్రామాలకు ఆదివారం ఉదయం 9గంటల నుంచి 11గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ సురేందర్ నాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు గమనించగలరని కోరారు.

దాతకు సన్మానం

అర్వపల్లి : అర్వపల్లిలోని శ్రీయోగానందలక్ష్మీనర్సింహస్వామి ఆలయ అభివృద్ధికి రూ.లక్ష విరాళం అందజేసిన హైదరాబాద్ వాసి కోనేరు వెంకటవినయ్–శ్వేతాదీప్తిలను శనివారం దేవాలయ ఆవరణలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు, హైకోర్టు న్యాయవాది దరూరి యోగానందచారి, దేవాలయ ఉత్సవ కమిటీ చైర్మన్ అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, వేల్పుల రమేష్, ముకుందారెడ్డి, జేరిపోతుల సోమయ్య, మేకల రాంబాబు, సతీష్‌రెడ్డి, దోరేపల్లి మధు, బొరోజు ఉపేందర్, సాయిని మనోహర్, సంపత్, రాజేష్, మామిడి రాజు తదితరులు పాల్గొన్నారు.

పదవీకాలం ముగిసిన ఎంపీటీసీలకు సన్మానం



మాజీ ఎంపీటీసీ కనుకు పద్మశ్రీనివాస్ దంపతులను సన్మానిస్తున్న నాయకులు

అర్వపల్లి : అర్వపల్లి మాజీ ఎంపీటీసీ సభ్యురాలు కనుకు పద్మశ్రీనివాస్ దంపతులను శనివారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు వేల్పుల రమేష్, బైరబోయిన రామలింగయ్య, మాజీ ఉపసర్పంచ్ పులిచర్ల ప్రభాకర్, నాయకులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీటీసీ మంజులకు సన్మానం..

నాగారం : ఎంపీటీసీ ఏగూరి మంజుల పదవీకాలం పూర్తవడంతో శనివారం పసునూరు గ్రామ కాంగ్రెస్ నాయకులు ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు తొడుసు లింగయ్య, పంది శ్రీనివాస్, మల్లేపాక రవీందర్, పొదిల నరేష్, శ్రీను, యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



మంజులను సన్మానిస్తున్న నాయకులు

అలంకారప్రాయంగా క్రీడా ప్రాంగణాలు

- కానరాని క్రీడా సామగ్రి.. మౌలిక వసతులు
- క్రీడా ప్రాంగణాల బోర్డులు నాటి చేతులు దులుపుకున్న కాంట్రాక్టర్లు
- కొన్ని చోట్ల పాఠశాలల ఆవరణల్లోనే ఏర్పాటు



జయరాం గుడి తండాలోని పాఠశాలలో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణం బోర్డు



పిల్లలజెగ్గు తండాలో పిచ్చిమొక్కలతో నిండిపోయిన క్రీడాప్రాంగణం

చివ్వెంల : గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులతో పాటు, యువతను క్రీడల్లో ప్రోత్సహించేందుకు గత ప్రభుత్వం క్రీడాప్రాంగణాలు ఏర్పాటు చేసింది. కానీ అవి ప్రస్తుతం సదుపాయాలు లేకపోవడంతో అలంకారప్రాయంగా మారాయి. ఆయా చోట్ల వాటి ఏర్పాటు పేరుకు మాత్రమేనని, నిధులు వృథా చేశారని సర్వత్రా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. చాలా చోట్ల స్థల సేకరణ కూడా సరిగా చేయలేదు. కొన్ని చోట్ల కొత్త స్థలాలను వెదకడంలో విఫలమై తూతూ మంత్రంగా పాఠశాల ఆవరణలోనే క్రీడాప్రాంగణాల బోర్డులు ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారు. కొన్ని గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలు పూర్తయినా వాటిలో పరికరాలు లేక సద్వినియోగం కావడంలేదు. లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించిన క్రీడాప్రాంగణాలను ఉపయోగించుకోకపోవడంతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదు. ఒక్కో గ్రామంలో రూ.లక్ష నుంచి రూ.2లక్షల వరకు అవసరాన్ని బట్టి నిధులను ఉపయోగించి క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేశారు. ప్రాంగణాల ఏర్పాటు ఆఘమేఘాల మీద పూర్తి చేయాలన్న ఉన్నతాధికారుల ఒత్తిళ్లతో సర్పంచ్‌లు ఈజీఎస్ నిధులతో పనులు చేపట్టారు. అయితే ఇప్పటికీ కొన్ని చోట్ల చేపట్టిన పనులకు బిల్లులు రాలేదని పలువురు వాపోతున్నారు.

పాఠశాలల్లో బోర్డులు ఏర్పాటు..

మండలంలో 31గ్రామపంచాయతీల్లో ప్రతి గ్రామంలో అర ఎకరం స్థలంలో నూతనంగా క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేయాల్సింది. కానీ మండలంలోని కొన్ని గ్రామాల్లో స్థలాలు లేకపోవడంతో పాఠశాలల్లో ఎటువంటి పనులు చేయకుండా బోర్డులు ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారు. కొన్ని గ్రామాల్లో మాత్రమే బయట స్థలాలు సేకరించి క్రీడామైదానాలు ఏర్పాటు చేశారు. ఇదిలా ఉండగా ప్రాంగణాల ఏర్పాటులో వినియోగించాల్సిన నిధులు ఆయా చోట్ల వృథా కావడంతో లక్ష్యం పక్కదారి పట్టిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అనువైన స్థలాల్లో క్రీడాప్రాంగణాలు ఏర్పాటు చేసి, నిర్వహణ కోసం సరైన సదుపాయాలు కల్పించాలని పలువురు యువకులు కోరుతున్నారు.

ప్రత్యేక స్థలాల్లో ఏర్పాటు చేయాలి

ప్రభుత్వం గ్రామాల్లో ఏర్పాటు చేసిన క్రీడాప్రాంగణాలు ప్రత్యేక స్థలాల్లో ఏర్పాటు చేయాలి. కొన్ని చోట్ల పాఠశాల ఆవరణలోనూ ప్రాంగణాలు ఏర్పాటు చేశారు. దీంతో యువతకు, విద్యార్థులకు ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయింది.

– వీరబోయిన సైదులు, వట్టిఖమ్మంపహాడ్

ఉన్నతాధికారులకు తెలిపాం

గ్రామాల్లో క్రీడాప్రాంగణాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో ఆయా గ్రామాల్లో స్థలాలు సేకరించాం. క్రీడాప్రాంగణాల పనులు చేయించాం. స్థలాలు లేని గ్రామాల్లో పాఠశాలల్లో సరిపడా నిధులు ఉపయోగించి ప్రాంగణాలు ఏర్పాటు చేశారు. కొన్ని చోట్ల ఉన్న సమస్యలు, బిల్లులు రాని విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాం.

– ఎల్.లక్ష్మి ఎంపీడీఓ, చివ్వెంల

బాబూ జగ్జీవన్ రామ్‌కు ఘన నివాళి



బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

తుంగతుర్తి : స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతిని శనివారం మండల కేంద్రంలో అంబేడ్కర్ యూత్ క్లబ్, జాంబవంత యూత్‌క్లబ్, బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడారు. సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషిచేసిన సంఘ సంస్కర్త జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం నేటితరం యువకులు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తాడికొండ సీతయ్య, బీఆర్‌ఎస్ నాయకులు గుండగాని రాములు గౌడ్, తడకమళ్ల రవికుమార్, బొంకూరి మల్లేష్, అంబేడ్కర్ యూత్ క్లబ్ అధ్యక్షుడు కొండగడుపుల వెంకటేష్, జాంబవంత యూత్ క్లబ్ మాజీ అధ్యక్షుడు బొంకూరి మధు, బొజ్జ సాయికిరణ్, మల్లెపాక రాములు, కొండగడుపుల శ్రీకాంత్, చింతకుంట్ల సురేష్, పత్తేపురం సాయిరాం, బొంకూరి సాయి, కడియం గోపి, ఏపూరి మహేష్, గడ్డం నితిన్, పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



మామిడాలలో పిచ్చి మొక్కలను పరిశీలిస్తున్న ఎంపీడీఓ లాజర్

తిరుమలగిరి : ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీఓ లాజర్ కోరారు. శనివారం మామిడాల గ్రామంలో పలు కాలనీలను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. గ్రామంలో పచ్చదనం, పారిశుద్ధ్యం నిర్వహణకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మధు, సిబ్బంది పాల్గొన్నారు.

సహకార సంఘాలను బలోపేతం చేయాలి



తిరుమలగిరిలో జెండా ఆవిష్కరిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్

తిరుమలగిరి : సహకార సంఘాల బలోపేతం కోసం పాలకవర్గాలు కృషి చేయాలని తిరుమలగిరి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి చైర్మన్ పాలెపు చంద్రశేఖర్ కోరారు. శనివారం పీఏసీఎస్ కార్యాలయంలో అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సహకార సంఘం జెండాను ఆవిష్కరించారు.

తుంగతుర్తి : మండల కేంద్రంలోని రైతు సేవా సహకార సంఘం కార్యాలయంలో శనివారం అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీసీబీ డైరెక్టర్, సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు సహకార సంఘం జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు యాదగిరి, రామచంద్రు, మజీదు, భిక్షం రెడ్డి, రవీందర్ రెడ్డి, యాకయ్య, చాంప్ల నాయక్, అసిస్టెంట్ మేనేజర్ షరీఫ్, సొసైటీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, సిబ్బంది యాదగిరి, మహేష్, ఉమేష్ పాల్గొన్నారు.

అర్వపల్లి : అర్వపల్లిలోని పీఏసీఎస్ కార్యాలయంలో శనివారం అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సహకార జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో సీఈఓ మేడబోయిన రామస్వామి, డైరెక్టర్లు దేవరకొండ బాలయ్య, కోట సోమలింగం, సిబ్బంది ఆడెపు శ్రీకాంత్, సూరారపు శ్రీను, మహేందర్, సైదులు పాల్గొన్నారు.



తుంగతుర్తిలోని రైతు సేవా సహకార సంఘంలో జెండా ఆవిష్కరిస్తున్న డీసీసీబీ డైరెక్టర్ సైదులు



అర్వపల్లిలో సహకార దినోత్సవంలో పాల్గొన్న సీఈఓ, డైరెక్టర్లు

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైంది

తిరుమలగిరి : ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని, అంకిత భావంతో పని చేస్తూ విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పాలని మండల విద్యాధికారి ఐ.శాంతయ్య కోరారు. తిరుమలగిరి మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ పాఠశాల నుంచి పదోన్నతిపై వెళ్తున్న బి.అంజయ్య, కె.సత్తయ్య, బదిలీపై వెళ్తున్న కె.వెంకటయ్య, కె.శైలజలను ఘనంగా శనివారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు బి.శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు సీహెచ్.అంజయ్య, ఉపాధ్యాయులు అశోక్‌రెడ్డి, కవిత, సత్యనారాయణరెడ్డి, వెంకటరామనర్సయ్య, సొమ్యాబాయి తదితరులు పాల్గొన్నారు.

చివ్వెంల : తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు పబ్బతి వెంకటేశ్వర్లు, పరమేష్, గౌసియా బేగం, తమీమ్‌సుల్తానా, కవితలను పూలమాల, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం రేణుక, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



చివ్వెంల : బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను సన్మానిస్తున్న తోటి ఉపాధ్యాయులు

పెన్‌పహాడ్ : భక్తాళాపురంలోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న బింగి కరుణాకర్ పదోన్నతిపై మోతె మండలం బుర్కచర్ల యూపీఎస్ పాఠశాలకు వెళ్లారు. ఈ సందర్భంగా శనివారం ఆయనను ప్రధానోపాధ్యాయుడు వీరబోయిన నాగయ్య ఆధ్వర్యంలో సన్మానించారు.



పెన్‌పహాడ్ : భక్తాళాపురంలో..



తిరుమలగిరిలో..

అరుణాచలానికి ప్రత్యేక బస్సులు

కోదాడ రూరల్ : గురుపౌర్ణమి సందర్భంగా ఈ నెల 21న తమిళనాడులోని అరుణాచలంలో గిరి ప్రదక్షిణ చేయాలనుకునే భక్తుల కోసం కోదాడ బస్సు డిపో నుంచి ప్రత్యేక బస్సు సర్వీస్ ఏర్పాటు చేస్తున్నట్లు డిపో మేనేజర్ శ్రీహర్ష తెలిపారు. ఈమేరకు శనివారం బస్టాండ్‌లో బస్సు వివరాలను తెలిపే పోస్టర్, కరపత్రాలను ఆర్టీసీ ఉద్యోగులతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. బస్సు ఈ నెల 19న డిపో నుంచి బయలుదేరి కాణిపాకం, గోల్డెన్ టెంపుల్, అరుణాచలం గిరి ప్రదక్షిణ చేసుకొని తిరిగి 22న కోదాడకు చేరుకుంటుందని చెప్పారు. పెద్దలకు రూ.4వేలు, పిల్లలకు రూ.2,200 చార్జీలు నిర్ణయించినట్లు పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 95739 53143, 73828 33303, 77804 33533 నంబర్లను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ నాగశ్రీ, సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీసీతారాముల మాస కల్యాణం



కల్యాణోత్సవం జరిపిస్తున్న అర్చకులు

భానుపురి : పట్టణంలోని బొడ్రాయి బజార్‌లో గల శ్రీవేదాంత భజన మందిరంలో శ్రీసీతారామచంద్ర స్వామి పుట్టిన నక్షత్రం పునర్వసు సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు, మాస కల్యాణాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మందిర ప్రధానార్చకులు దరూరి సింగరాచార్యులు, దరూరి రాఘవాచార్యులు ఆధ్వర్యంలో శ్రీసీతారామ చంద్ర స్వామి ఉత్సవమూర్తులకు పంచామృత అభిషేకాలు చేపట్టారు. ప్రత్యేకంగా అలంకరించిన సింహాసనంపై పునర్వసు మాస కల్యాణ మహోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భజన మందిరం కార్యదర్శి నకిరకంటి రాజశేఖర్, కోశాధికారి సోమ అశోక్, కమిటీ సభ్యులు సోమ సుమన్, సోమ ధనుంజయ్, సోమ రవి, ఓరుగంటి శేఖర్, కొత్త వెంకన్న, నాగేశ్వరరావు, శీల శంకర్, కొత్తూరు రాజు, కొత్తూరు స్వాతి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి



బి.చందుపట్లలో పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న దామోదర్ రెడ్డి

- మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి

చివ్వెంల : కాంగ్రెస్‌తోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని బి.చందుపట్ల గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆర్డీఆర్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడారు. పది సంవత్సరాల కాలంలో బీఆర్‌ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి శున్యమని తెలిపారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొప్పుల వేణారెడ్డి, మండల అధ్యక్షుడు ధరావతు వీరన్న నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేములపల్లి వాసుదేవరావు, కొండలరావు, రమేష్‌రావు, యల్లయ్య, ముద్ద వెంకన్న, హరిక్రిష్ణ, క్రిష్ణవేణి, క్రిష్ణ, సైదులు, పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలో సామూహిక అక్షరాభ్యాసం



అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులతో అక్షరాభ్యాసం చేయిస్తున్న ఉపాధ్యాయులు

నాగారం : మండల పరిధిలోని లక్ష్మాపురం అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జగలం యాకస్వామి అంగన్‌వాడీ కేంద్రంలోని విద్యార్థులతో అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం ఆయన మాట్లాడారు. అక్షరంతోనే చిన్నారుల భవిష్యత్తు మొదలవుతుందని అన్నారు. విద్యతోనే సంపూర్ణ జ్ఞానం లభిస్తుందని తెలిపారు. అనంతరం గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహారం, పాలు, గుడ్లు పంపిణీ చేశారు. అనంతరం వైద్య సిబ్బంది మాట్లాడుతూ ఆహార నియమాలు, పరిశుభ్రత తదితర అంశాలపై గర్భిణులకు, బాలింతలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పల్లె దవాఖాన డాక్టర్ విజయ్, అంగన్‌వాడీ టీచర్ మల్లెపాక కవిత, ఏఎన్‌ఎంలు స్వప్న, మణి, ఆశకార్యకర్త మల్లెపాక శోభారాణి, ఆయా కుంటపల్లి లింగమ్మ, గ్రామస్తులు శాగంటి నరహరి, మరిపెల్లి వీరయ్య, గండెల నరేష్, తడకమళ్ల లెనిన్, జాటోతు నవీన్, గర్భిణులు, బాలింతలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి



సూర్యాపేటలో శ్యామా ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



తుంగతుర్తిలో నివాళులర్పిస్తున్న నాయకులు

భానుపురి : భారతీయ జన సంఘ్ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతిని సూర్యాపేటలోని బీజేపీ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకుడు సంకినేని వరుణ్‌రావు జిల్లా నాయకులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేంద్ర, మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎండీ అబిద్, జిల్లా ఉపాధ్యక్షుడు చల్లమల్ల నరసింహ, జిల్లా అధికార ప్రతినిధి పలస మల్సూర్ గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి తొనకునూరి సంతోష్ కుమార్, పట్టణ ఉపాధ్యక్షుడు కందుల రమేష్, జిల్లా నాయకులు జోగం శ్రీనివాస్, యార్లగడ్డ రామారావు, మైనారిటీ మోర్చా పట్టణ అధ్యక్షుడు షేక్ సలీం పాషా తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతిని పురస్కరించుకొని శనివారం నియోజకవర్గ కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడారు. ముఖర్జీ ఆధునిక హిందూ జాతీయవాదాన్ని విశ్వసించాడని అన్నారు. హిందూ మహాసభ, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సభ్యుడైన శ్యామా ప్రసాద్ ముఖర్జీ, భారతీయ జనసంఘ్‌ను స్థాపించి దేశంలో తొలి హిందూవాద రాజకీయ పార్టీని స్థాపించిన నేతగా స్థానం సంపాదించాడని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, కడియం రామచంద్రయ్య, సంకినేని రవీందర్ రావు, మల్లెపాక సాయి బాబా పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలో ప్రజావ్యతిరేక పాలన



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కిషోర్‌కుమార్



కుంటపల్లిలో చెక్కు అందజేస్తున్న కిషోర్‌కుమార్

- మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్

నూతనకల్ : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రజావ్యతిరేక పాలన కొనసాగుతోందని మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వాటిని అమలు చేయకపోగా పాత పథకాల విషయంలో పంచాయతీ పెడుతుందని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను అబాసుపాలు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మున్నా మల్లయ్య, మాజీ జెడ్పీటీసీలు గుగులోతు నర్సింగ్‌నాయక్, జీడి భిక్షం, చూడి లింగారెడ్డి, బత్తుల సాయిలుగౌడ్, బిక్కి బుచ్చయ్య, బత్తుల విద్యాసాగర్, గాద్దుల లింగరాజు, బత్తుల విజయ్‌కుమార్, రేసు వెంకటేశ్వర్లు, ఇమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, మహేశ్వరం మల్లికార్జున్ పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం

మద్దిరాల : బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. కుంటపల్లి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్త గుండ్ల ఉమేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. అయితే అతడికి పార్టీ క్రియాశీల సభ్యత్వం ఉండడంతో పార్టీ నుంచి మంజూరైన రూ.2లక్షల బీమా చెక్కును శనివారం కుంటపల్లి గ్రామంలో మృతుడి కుటుంబ సభ్యులకు అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఎస్‌ఏ.రజాక్, మాజీ సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, దుగ్యాల రవీందర్‌రావు, కోడి శ్రీనివాస్ యాదవ్, జలకర్ర చంద్రమౌళి, మాజీ ఎంపీటీసీలు శిరంశెట్టి వెంకన్న, అవిలయ్య తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నాగారం : కొత్తపల్లి గ్రామానికి చెందిన సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ సీనియర్ నాయకుడు దిగోజు సోమాచారి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ సందర్భంగా పలువురు నాయకులు శనివారం మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ డివిజన్ అధ్యక్షుడు సంపెట కాశయ్య, న్యూడెమోక్రసీ నాయకులు యారాల సుధాకర్‌రెడ్డి, కడారి సైదులు, సంపెట కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి



మొక్కలు నాటుతున్న ఎంఈఓ, తదితరులు

అర్వపల్లి : పర్యావరణ పరిరక్షణ కోసం పాఠశాలల్లో ప్రతి విద్యార్థి మొక్కను నాటి సంరక్షించాలని ఎంఈఓ బి.బాలునాయక్ కోరారు. జాజిరెడ్డిగూడెం జెడ్పీహెచ్‌ఎస్‌లో శనివారం పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జాతీయ టెన్నిస్ క్రీడాకారిణి, పూర్వ విద్యార్థిని డాక్టర్ బోయలపల్లి రేఖ, ఇన్‌చార్జ్ హెచ్‌ఎం ఎస్.మంజుల, పురుషోత్తం, పీడీ ఎల్.సైదులు, మాజీ ఎంపీటీసీ కుంభం కల్యాణిమధు, రిటైర్డ్ హెచ్‌ఎంలు కుంభం రాంమూర్తి, ఎల్లెంల కొమిరెల్లి, కర్నాటి రంగయ్య, పాఠశాల చైర్‌పర్సన్ వెంకటరమణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి



నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న బోయలపల్లి రేఖ

అర్వపల్లి : ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి రేఖ చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కృషి చేస్తున్నట్లు ఆ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ బోయలపల్లి రేఖ చెప్పారు. మండల పరిధిలోని జాజిరెడ్డిగూడెం జెడ్పీహెచ్‌ఎస్, పీఎస్‌ల ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు శనివారం ఉచిత నోట్ పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. అనంతరం టెన్త్‌లో ప్రతిభ కనబర్చిన వైష్ణవి, రేణుశ్రీలకు ఒక్కొక్కరికి రూ.5వేల చొప్పున నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బి.బాలునాయక్, మాజీ సర్పంచ్ మడ్డి పద్మ, ఇన్‌చార్జ్ హెచ్‌ఎంలు ఎస్.మంజుల, సీహెచ్.నాగరాజు, పాఠశాల చైర్‌పర్సన్ కె.వెంకటరమణ, పురుషోత్తం, పీడీ సైదులు, మాజీ ఎంపీటీసీ కుంభం మధు, కల్యాణి, రిటైర్డ్ హెచ్‌ఎంలు ఎల్లెంల కొమిరెల్లి, కుంభం రాంమూర్తి, కర్నాటి రంగయ్య, దిర్శనపు కృష్ణమూర్తి, పూర్వ విద్యార్థులు బింగి కృష్ణమూర్తి, సూతారపు అనిల్, పాక వీరేష్, పేరెబోయిన ఉప్పలయ్య, వి.రాములు, పెద్ది శ్రీను, రెండు పాఠశాలల ఉపాధ్యాయులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల దుష్ఫలితాలపై అవగాహన

నడిగూడెం : మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ఫలితాలపై శనివారం నడిగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఎవరైనా గంజాయి విక్రయించినా, సేవించినా పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.